
10

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 26 జూలై 2025 | 10 పేజీలు



2లో

## పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం

# అహర్నిశలు కృషి చేస్తోంది

■ అర్హులందరికీ రేషన్ కార్డులు ■ లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ ■ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

అరులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్, తహసీల్దార్ రాజ్ మనోహర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు 2 విడతలలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 18 వేల వరకు రేషన్ కార్డుల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలను పరిశీలించారు.


2

## తిరుగుబాటుకు నేనే

# నాయకత్వం వహిస్తా..!

■ జీవో 49తీసుకువస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
■ టైగర్ జోన్‌లో రాకపోకలు నిలిపివేస్తే ఊరుకునేది లేదు
■ పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించం
■ పద్ధతి మార్చుకోవాలని ఇప్పటికే పలుమార్లు అటవీ శాఖ అధికారులను హెచ్చరించాం
■ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మరో కీలక ప్రకటన చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అడవుల్లో వెళ్లారని బీసీలను, గొర్రెలు, మేకల కాపరులను అడ్డుకుంటే తిరగబడతారని అటవీశాఖ అధికారులకు హెచ్చరించారు. అంతేకాదు.. వారి తిరుగుబాటుకు నేనే నాయకత్వం వహిస్తా అని సంచలన ప్రకటన చేశారు. అడవుల్లో కలప ఎలా మాయమవుతోంది? అని ప్రశ్నించారు. గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. పశువుల కాపరులు, మేదరులు అటవిలోకి వెళితే వారిని ఇబ్బంది పెడితే, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురిచేస్తు ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.


6

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో..

# ఎడతెరిపి లేని ముసురు వాన

■ స్తంభించిన జన జీవనం ■ జలకళను సంతరించుకున్న చెరువులు, ప్రాజెక్టులు
■ జలదిగ్బంధంలో పలు గ్రామాలు ■ మునిగిన లోవెల్ వంతెన ■ పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
■ ఉధృతంగా ప్రాణహిత, పెన్‌గంగ ■ పూర్తిగా నీట మునిగిన పత్తి ■ కనువిందు చేస్తున్న జలపాతాలు..
■ బురదమయంగా అటవీ సమీప గ్రామాల రోడ్లు ■ వాగులు ఉప్పొంగడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి

## జీపీవో, లైసెన్స్‌డ్ సర్వేయర్ల

# పరీక్షలు పకడ్బందీ నిర్వహించాలి

■ ఎటువంటి పొరపాట్లను తావివ్వకూడదు..
■ సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించాలి
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - 4లో



## ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీ సర్లుగా ఐఏఎస్‌లను నియమించింది. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాకు సి.హరికిరణ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరు, వర్షాకాల పరిస్థితులపై వీరు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి నివేదిక ఇవ్వనున్నారు.

## విద్యార్థులలో ఆంగ్ల భాష

# నైపుణ్యం పెంపొందించండి

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త

గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలబాలికల్లో ఆంగ్లభాషపై నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త అన్నారు. స్థానిక పీఎంఆర్సి భవనంలో యంగ్ లీడర్స్ క్లబ్ ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రతి విద్యార్థిని ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడడం చదివే విధంగా ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు భాషా నైపుణ్యాన్ని వృద్ధి చేయాలన్నారు.

వివరాలు 8లో





# పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం
# అహర్నిశలు కృషి చేస్తోంది

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్






**జన్నారం, జూలై 25 (ప్రభాత సమాచారం)** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్స్‌లో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులు, అదే విధంగా గౌడన్నలకు కటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నాడు బిఆర్ఎస్ చేసిన పాపం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగ పడుతోందని అన్నారు. పేద ఆడ బిడ్డల కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.









# తిరుగుబాటుకు నేనే
# నాయకత్వం వహిస్తా..!

## ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్



**జన్నారం, జూలై 25 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మరో కీలక ప్రకటన చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అడవుల్లో వెళ్లారని బీసీలను, గొర్రెలు, మేకల కాపరులను అడ్డుకుంటే తిరగబడతారని అటవీశాఖ అధికారులకు హెచ్చరించారు. అంతేకాదు.. వారి తిరుగుబాటుకు నేనే నాయకత్వం వహిస్తా అని సంచలన ప్రకటన చేశారు. అడవుల్లో కలప ఎలా మాయమవుతోంది? అని ప్రశ్నించారు. గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. పశువుల కాపరులు, మేదరులు అటవిలోకి వెళితే వారిని ఇబ్బంది పెడితే, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురిచేస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

**ఆదిలాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)** రైలు పట్టాలపై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం అర్ధరాత్రి ఆదిలాబాద్‌లో చోటు చేసు కుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ వివరాల ప్రకారం.. పట్టణంలోని ఖుర్షీద్ నగర్‌కు చెందిన కపిల్ (26) స్థానిక ఆర్టీవో కార్యాలయ సమీపంలోని రైల్వే గేట్ వద్ద సమీపంలో పూర్ణ ప్యాసింజర్ రైలు ముందు పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు

**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)** శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ సీఐ రవీందర్ తెలిపారు. శుక్ర వారం ఆసిఫాబాద్ పట్టణంలోని భాగ్యనగర్‌లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో సరైన పత్రాలు లేని 40 బైకులు, 4 ఆటోలు సీజ్ చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిం చారు. ఫోన్‌కు వచ్చే అనవసర కాల్స్, మెసేజ్ లింకులకు స్పం దించకూడదని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, కాలనీలోకి వచ్చే అపరిచిత వ్యక్తుల పై క్షణం కూడా నిర్లక్ష్యం చూపకుండా జాగ్రత్తగా ఉండాలని కో రారు. ఏదైనా అనుమానం కలిగినప్పుడు వెంటనే పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహి స్తున్నామని సీఐ రవీందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాలు గు ఎస్ఐలు, 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# 28న మంచిర్యాలలో మినీ జాబ్‌మేళా

## జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 గం॥లకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థలో హైదరాబాద్ ప్రాంతంలో పని చేసేందుకు 40 ఫార్మాసిస్టు (స్త్రీ/పురుషులు), 20 ట్రైనీ ఫార్మాసిస్టు (పురుషులు), 30 ఫార్మసీ అసిస్టెంట్ (పురుషులు), 10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ (పురుషులు) పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు ఎస్.ఎస్.సి./ఇంటర్/డి/బి/ఎం-ఫార్మసీ డిగ్రీ అర్హత కలిగి 18-35 సం॥ల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 8247656356, 7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# లోకేశ్వరంలో ప్రోటోకాల్ రగడ..

**లోకేశ్వరం, జూలై 25 (ప్రభాత సమాచారం)** లోకేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రోటోకాల్ రగడతో రసాభాసాగా మారింది. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరు కాగా ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావులకు స్థానిక అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో వారు నిరసనకు దిగి స్టేజీ ముందు బైఠాయించారు. తహసీల్దార్ నాయకుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవా లన్నారు. గతంలో కూడా ఇలాగే వ్యవహరించాలని ఆరోపించారు. ఎమ్మెల్యే నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినిపించుకోలేదు.



# నూతన రేషన్ కార్డులతో అర్హులకు మేలు

## ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ముథోల్, జూలై 25 (ప్రభాత సమాచారం)** నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద ప్రజలందరికీ మేలు చేకూరిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయని అన్నారు. ముధోల్ నియోజక వర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 17609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయని అన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కున్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది




నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రజలకు ప్రతీ నెలా క్రమం తప్పకుండా సమయానికి బియ్యాన్ని అందించాలని సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా, వినియోగించుకోవాలని కోరారు. చాలా ఏండ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు ఇవ్వడం మంచి విషయం అని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శివకుమార్, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# భయపెడుతున్న గ్రామ సింహాలు..

**బోథ్, జూలై 25 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లే రోడ్డులతో పాటు ఇతర రహదారులపై వీధికుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ, కార్యాలయాలకు వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోడ్లపై ప్రయాణించాలంటేనే భయబ్రాంతులకు లోనవుతున్నామని పలువురు వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు రోడ్ల వెంట నడవడానికి కూడా భయపడుతున్నారు. కొన్ని కాలనీలలో ద్విచక్ర వాహనాలను కుక్కలు వెంబడిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతాయనే ఆందోళన వాహనదారులలో కనిపిస్తోంది. కొన్ని వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో పిల్లలను ట్యూషన్‌కు గానీ, బయటకు గానీ పంపాలంటే తల్లి దండ్రులు భయపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



**లోకేశ్వరం, జూలై 25 (ప్రభాత సమాచారం)** లోకేశ్వరం మండలంలోని అర్లి గొడిసెర మరియు నరసింహనగర్ తండా గ్రామలలో ఒక్కొక గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మంజూరైన రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి పంచాయతీ భవనం ఒక కేంద్ర బిందువుగా ఉంటుందని, గ్రామపంచాయతీ భవనం గ్రామ అభివృద్ధి ప్రజల అవసరాలను తీర్చే దిశగా గ్రామపంచాయతీ కార్యాలయం ఉంటుందన్నారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడమే, గ్రామపంచాయతీ భవనలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల సేవలోకి తీసుకురావాలని కోరుతున్నానన్నారు. మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సాంకేతిక విజ్ఞానంపై అవగాహన సదస్సు




**లక్షెట్టిపేట, జూలై 25 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మండల న్యాయ సహాయ అధికారి, జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల ఆధ్వర్యంలో సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి వలన లాభనష్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి కిరణ్ మాట్లాడుతూ.. సాంకేతికత వలన జరిగే లాభ నష్టాలపై కళాశాల విద్యార్థుల కి అవగాహన కల్పించారు. విజ్ఞానాన్ని మంచికి, చదువుకు వినియోగించాలి కానీ చెడుకి వినియోగిస్తే కలిగే ఇబ్బందుల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి.సత్తన్న, జనరల్ సెక్రటరీ. ఎస్. ప్రదీప్ కుమార్, ఏజీపి సత్యం,సీనియర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్,అక్కల.శ్రీధర్ పాల్గొన్నారు.



## అధికారులు తమ విధులను

# సమర్థవంతంగా నిర్వహించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి డి. అంజయ్య లతో కలిసి సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఎ.పి.ఎం.)లకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెర్ప్ సి.ఈ.ఓ. ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో సెర్ప్ ఎ.పి.ఎం.లుగా ఎక్కువ కాలం ఒకే ప్రాంతంలో పని చేస్తున్న వారిని బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎ. పి. ఎం. లుగా పని చేస్తున్న 20 మందికి వారి సీనియారిటీ ప్రకారం ఓపెన్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ ఎస్సైగా కిరణ్

**బెల్లంపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సైగా కిరణ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణకు అన్ని వర్గాల వారితో మమేకమై కృషి చేస్తానని స్పష్టం చేశారు. గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.




# 35శాతం లాభాల వాటా చెల్లించాలి

**మందమర్రి, జూలై 25 (ప్రభాత సమాచారం)** సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సొంతింటి పథకంపై కమిటీ నియమించి విది విధానాలు ప్రకటిస్తామని గత కార్పొరేట్ సిఅండ్ఎండీ స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అతీగతి లేదని విమర్శించారు. రక్తాన్ని చెమటగా మార్చి బొగ్గు ఉత్పత్తి సాధించి దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల నుండి ఇన్కమ్ టాక్స్ రూపంలో సంవత్సరానికి నాలుగునెలల వేతనాన్ని టాక్స్ రూపంలో శ్రమ దోపిడీ చేస్తున్నారని మండి పడ్డారు. అధికారులకు చెల్లించే విధంగా పేర్క్ పై అలవెన్స్ లను సింగరేణి యజమాన్యం చెల్లించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ యాజమాన్యానికి చీమ కుట్టినట్టు కూడా లేదని యాజమాన్యం తీరుపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. రిటైర్డ్ కార్మికులు వైద్య సేవల కోసం చార్జీలు వసూలు చేయ రాదని, రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్ త్వరగా ఇవ్వాలని, కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. గనులపై ఉన్న క్యాంటీన్లలో నాణ్యమైన టిఫిన్స్, భోజన సౌకర్యం, కల్పించాలని, ఏరియా స్టోర్, వర్క్ షాప్ లలో క్లర్క్ పోస్టులను భర్తీ చేయాలని.




నాణ్యమైన పనిముట్లు, హ్యాండ్ గ్లోజెస్, బాట బూట్లు అందజేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులందరినీ ఒకటి చేసి ఆందోళనలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సివి రమణ,ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి, ఎగ్గేటి రాజేశ్వర రావు, సుదర్శన్ రెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జీపీవో, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## సంబంధిత అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 27వ తేదీన (ఆదివారం) జరగబోయే గ్రామ పాలనా అధికారులు (జీపీవో), లైసెన్స్ సర్వేయర్ల నియామక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీవో పరీక్ష నిర్వహణకు పట్టణంలోని చాణక్య పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మొత్తం 55 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులను 10 గంటలలోపు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వెల్లడించారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 85 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్షకు ఏడి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్ష సమయంలో మూసి



వేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి ఆర్. సుదర్శన్ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్ లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళ కళాశాల(టీ జీ ఎస్ డబ్ల్యూ ఆర్ డీ సీ) లో దోస్త్ ప్రత్యేక విడత ప్రవేశాలు శుక్రవారం నుంచి ప్రారంభమయినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్. జి. అనూష తెలిపారు. బీఎస్సీ (ఎంపీసీఎస్), (ఎంఎస్డీఎస్), (బీజేడీస్), (ఎంజేడీస్), బీకాం (బీఏ), బీకాం (కంప్యూటర్స్ అప్లికేషన్), బి.ఏ(హెచ్ఈపీ) కోర్సుల్లో ఉన్న ఖాళీలను ఈ నెల 31 వరకు స్పాట్ అడ్మిషన్ల రూపంలో భర్తీ చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు పదవ తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2025 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టిసి ధ్రువీకరణ పత్రాలతో నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి




**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి చేస్తుందని అర్బన్ అధ్యక్షులు బల్స గజ్జరం ప్రధాన కార్యదర్శి స్వామి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. టీఎస్ పీఆర్టీయు సంఘం విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేసిందని ఆ సంఘంలో సభ్యత్వం చేసుకోవడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి సంఘం నాయకులు మునిందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో కాషాయ జెండా ఎగురవేస్తాం

**మందమర్రి, జూలై 25 (ప్రభాత సమాచారం)**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కాషాయ జెండా ఎగురవేస్తామని జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. చిర్రకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మండల కమిటీ, వివిధ గ్రామాల బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని త్వరలో జరగనున్న ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను గెలుచు కోవడంతో పాటు జెడ్పీటీసీ స్థానాన్ని గెలుచుకొని మండలంలో బీజేపీ సత్తా చాటుతుందని ఆయన స్పష్టం చేశారు. మండలంతో పాటు చెన్నూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిజెపికి ప్రజల ఆదరణ పెరుగుతుందని రానున్న స్థానిక



ఎన్నికల్లో నియోజకవర్గంలో బిజెపి అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎరువులు దుకాణాలు, గోదాముల తనిఖీ

**బెల్లంపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. శుక్రవారం జిల్లా వ్యవసాయా అధికారి ఛత్రు నాయక్ ఆకస్మికంగా తనిఖీలకు దిగారు. బెల్లంపల్లి పట్టణం లోని పలు ఎరువుల దుకాణలను ఏ డి ఏ రాజానరేందర్, ఏవో ప్రేమ్ కుమార్ ల తో కలిసి తనిఖీ చేశారు. ఎరువుల నిలువలు, అమ్మకం వివరాలు పరిశీలించారు. డీలర్స్ ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా, ఎంఆర్పీ కంటే అధికంగా వాసులు చేసినా లైసెన్సు రద్దు చేసి క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. యూరియాను జిల్లా దాటిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లాకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులే వరూ పుకారులు నమ్మి ముందుగానే అధికంగా కొని పెట్టుకోవద్దని తెలిపారు. విడతలవారీగా రైతులు వినియోగించుకోవాలని వెల్లడించారు. యూరియా కొరత లేదని అందరు సంయమనం పాటించాలని కోరారు.

# ఎరువుల దుకాణాల తనిఖీలు

**లక్షెట్టిపేట, జూలై 25 (ప్రభాత సమాచారం)**

టాస్క్ ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో యూరియ నిలువలను, ఇతర అనుమానాస్పద ప్రదేశాలను ఎమ్మార్వో దిలీప్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఎస్సై సురేష్ లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ... యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఎరువుల నిల్వ పట్టిక ప్రతిరోజు అప్డేట్ చేయాల్సిందే అని ఫర్టిలైజర్ డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.



# టర్మినేటెడ్ జేఎంఈటీల పునర్నియామకానికి సింగరేణి అంగీకారం

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జేఎంఈటీ)లుగా చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. గురు వారం రాత్రి హైదరాబాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘమయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ), సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపారు. గతంలో జేఎంఈటీలు వివిధ కారణాల చేత విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగిందనీ, మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు 2024, నవంబర్ లో జరిగిన డైరెక్టర్(పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో ఛైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించామని, గత నెల 27న డైరెక్టర్ (పా) స్థాయిలో జరిగిన 51వ



నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షిక అంగీకారానికి వచ్చామన్నారు. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకారం కుదిరిందనీ ఏ ఐ టీ యూ సి నాయకులు వెల్లడించారు. ఒప్పంద విషయాలు...టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలను తాజా నియామకంగా గుర్తించడం. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ సర్వీసు విషయాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు.

# గోదావరి నదిలో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదు



**నార్నూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
గోదావరి నదిలో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు నార్నూర్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని తెలిపారు. కేసీఆర్ సారథ్యంలో నీళ్లు, నిధులు, నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రం సహకారమైన తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని వెల్లడించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుంచి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారని అన్నారు. గోదావరి, కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు, కేంద్ర జల సంఘం అనుమతులేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యవంశి, శేషు, రాథోడ్ , శివాజీ బోస్లె, సంతోష్, ప్యాక్స్ చైర్మన్ ఆడే సురేష్, పట్టణ అధ్యక్షులు ఫెరోజ్ ఖాన్, జడే దయానంద్ పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రాజన్న పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కార్మికుల సమావేశం నిర్వహించి ఈనెల 31న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికులకు పని భద్రత కార్మిక చట్టాల భామలు కూలి రేట్లు పెంపు ఇతర సదుపాయిలపై ఈ ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ లక్ష్మణ్ గంగన్న గఫూర్ బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి



**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహిస్తున్న వంట కార్మికులకు ప్రభుత్వం ప్రతినెల గౌరవితరాన్ని విడుదల చేయాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జెసి కిషోర్ కుమార్ కు వినతిపత్రం అందించారు. గౌరవ వేతనం ఇవ్వకపోవడంతో బిల్లు రాకపోవడం వల్ల వంట కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముఖ్య రమేష్ ఎస్ఎన్ రెడ్డి భోజన్న ఉమా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని తనిఖీ చేసిన జిఎం



**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని మందులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శుక్రవారం హాకా జనరల్ మేనేజర్ ఏ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు సంఘ కార్యాలయానికి చేరుకున్న జిఎం అక్కడ రికార్డులను పరిశీలించి యూరియా సరఫరా నిలువ విక్రయాలపై ఆరా తీశారు. ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. సంఘ కార్యాలయం నిర్వాణ రికార్డులను తనిఖీ చేసి సహకార సంఘాలను సమర్థవంతంగా రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వసంతరావు సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని వినతి



**కుభీర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలంలోని పార్డి (కె) గ్రామంలో ఎరువుల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రైతులు శుక్రవారం ఆత్మ చైర్మన్ సిద్ధం వివేకానందకు వినతి పత్రం అందజేశారు. యూరియా, డీఏపీ ఎరువుల కొరత రానీయకుండా తగినన్ని ఎరువులను తెప్పించి సరఫరా చేయాలని కోరారు. చైర్మన్ వివేకానంద మాట్లాడుతూ ఈపాటికే జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలిసి యూరియా కొరత రానివ్వద్దని ముందుచూపుతో అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించినట్లు తెలిపారు. సకాలంలో మండలానికి యూరియా వచ్చేలా ఎప్పటికప్పుడు స్టాకును పరిశీలించాలని కోరినట్లు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బందెల సత్యనారాయణ, లంక సురేష్, సుంకరి రఘు, ఆకుల సుకుమార్, సంతక్క రాములు, న్యాకపు పెద్ద కిష్టయ్య, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**తాండూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ జ్యోత్స్న, మాదారం ఎస్సై సౌజన్య, మండల వ్యవసాయాధికారిసుప్త ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులకు సూచించారు. మండలంలోని హనుమాన్ ఫెర్టిలైజర్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం కాసిపేట, ఇతర ఫెర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మిన, ఇతర ఎరువులకు లింకు చేసి అమ్మినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ ఎరువులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదన్నారు. దుకాణాల్లో ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రైతులు రసీదును తీసుకోవాలని, యజమానులు కూడా తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు స్టాకు నిలువలు, ధరల పట్టిక రైతులకు కనపడేలా ప్రదర్శించాలని చెప్పారు.





## గ్రామపాలన అధికారి, లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామపాలన అధికారుల (స్క్రీనింగ్, లైసెన్స్ సర్వేయర్ల అర్హత పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ భవనంలో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పరీక్షను జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లోపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతుందని వివరించారు. గ్రామపాలన అధికారులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, సర్వేయర్లకు 2 సెషన్లలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, పరిశీలకులు, రూట్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ కోత లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీరు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఉండేలాగా చూడాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులు సమయానుకూలంగా బస్సులు నడపాలని, వైద్య, ఆరోగ్యశాఖ తరఫున పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులతో శిబిరం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్ గజానన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్

**ఆదిలాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీసర్లుగా ఐఏఎస్‌లను నియమించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సి.హరికిరణ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరు, వర్షాకాల పరిస్థితులపై వీరు ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇవ్వనున్నట్టు సమాచారం.

## నాటిన మొక్కలను సంరక్షించాలి



**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
భావితరాలకు సహజ సిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో గల ఖాళీ స్థలంలో ఫలాలు అందించే మొక్కలు, పూజల మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం పట్టణంలోని ఉర్దూ మాధ్యమ ఉన్నత పాఠశాలను విద్యాశాఖాధికారులతో కలిసి సందర్శించారు. తరగతి గదులు, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, భోజనం, విద్యార్థుల ఆరోగ్యం అంశాలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పారిశుధ్య పనులు ప్రతి రోజు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అదనపు తరగతి గదులు, శుద్ధమైన తాగునీరు, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులను పలు సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఉదయ్‌బాబు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 'అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ'

**ఖానాపూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. ఉట్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో విపత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు శుక్రవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు, వాగులు, వంకలల్లో చిక్కుకున్న వారు 8500844365 నెంబరు డైల్ చేసి సహాయం పొందవచ్చు అన్నారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా అత్యవసర సాయం సమన్వయం చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు తక్షణమే సహాయం అందుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## శివాలయంలో చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్



**జన్నారం, జూలై 25 (ప్రభాత సమాచారం)**

జన్నారం పట్టణ శివారులోని కేతేశ్వర స్వామి కాంకాలమ్మ దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన కొండపల్లి అశోక్‌ను అరెస్టు చేశామని సీఐ రమణమూర్తి, ఎస్సై అనూష తెలిపారు. అశోక్ గురువారం రాత్రి దేవాలయంలో ప్రవేశించి హుండీని పగులగొట్టి రూ. 300 ఎత్తుకెళ్లారని తెలిపారు. పూజారి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశోక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని వారు వివరించారు.

## జాతీయ సమావేశంలో నిర్మల్ నేతలు

**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

ఢిల్లీలోని ట్రోట్ మైదానంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సమావేశంలో నిర్మల్ జిల్లాకు చెందిన ఓబీసీ నేతలు శుక్రవారం పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ ఓబీసీ సమావేశంలో పలువురు నేతలు డిమాండ్ చేయగా నిర్మల్ నుంచి మనోజ్ యాదవ్ ఆధ్వర్యంలో పదిమంది ఓబీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు.



# రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

### మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో 23వ త్రైపాక్ష డిఎంఎస్ ఎన్ నాగేశ్వర రావు

**మందమర్రి, జూలై 25 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థలో భూగర్భ గనులు, డిపార్ట్ మెంట్‌లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని హైదరాబాద్ రీజియన్ సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరరావు కోరారు. ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన 23వ ఏరియా స్థాయి రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి రక్షణ సూత్రాలపై అవగాహన కల్పించి, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణతో పనిచేయించాలని సూచించారు. ఉపరితల, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిష్ణాతులైన ఉద్యోగులను సునిశితమైన ప్రదేశాల్లో నియమించా లన్నారు. అనంతరం సింగరేణి డైరెక్టర్(పీ.పీ) కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణిలో రక్షణ చర్యలపై యాజ మాన్యం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామన్నారు. జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులు, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామన్నారు.





రక్షణ పై సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌ను ప్రతి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు వివరించినట్లు తెలిపారు. యూనియన్ల నాయకులు మాట్లాడుతూ గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా అధునాతన యంత్రాలు, నూతన సాంకేతిక తను వినియోగించుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకుల సూచనలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులు, అధికారుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే, నాయకులు



**బెల్లంపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి నియోజకవరగంలో అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని,పాలుసమాస్యలు పరిష్కరించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నేతృత్వంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధిలో వెనకబడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య సీనియర్ నాయకులు ఎం.సూరిబాబు, నర్సింగరావు, ప్రదీప్, హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆసిఫాబాద్‌లో మూడు రోజులు వర్షం



**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

మండలంలో శుక్రవారం ముసుర వాన కురిసింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి పెరిగి దిందా గ్రామా నికి రాకపోకలు నిలిచిపోయాయి. శివపల్లి గ్రామస్థులు సైతం ఒర్రె ఉప్పొంగి ప్రవహిస్తుం డడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. బాబాసాగర్‌లోని నాయకప్నగూడ వాగులో నుంచి అష్ట కష్టాల మీద ప్రజలు పనులు చేసుకునేందుకు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పత్తి పంట సైతం నీట మునిగింది. కర్జెల్లి గ్రామానికి చెందిన బాయక్క ఇల్లు రాత్రి సమయంలో వర్షానికి కూలిపోయింది. ఇల్లు కూలిన సమయంలో ఎవరు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. దహెగాం మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కల్వాడ శివారులోని పాల్వాయి పురుషోత్తరావు ప్రాజెక్టులో భారీగా వరద నీరు చేరి నిండుకుండలా మారింది. వారం క్రితం వరకు భారీ వర్షాలు లేక పోవడంతో ప్రాజెక్టు నీరు లేక ఎండిపోయింది. ప్రసుత్తం నాలుగు రోజులుగా కురస్తున్న వర్షాలకు భారీగా వరద నీరుచేరడంతో పూర్తి స్థాయిలో నిండింది. దీంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనువిందు చేస్తున్న బుగ్గ జలపాతం మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు సర్కెపల్లి అటవీ ప్రాంతంలోని బుగ్గ జలపాతం కనువిందు చేస్తోంది. గుట్టపై నుంచి జాలువాతు రుతున్న నీటి ప్రవాహం పాల నురగలా కనిపిస్తూ సందర్శకులను ఆకట్టుకుంటోంది. మండల కేంద్రానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతానికి సర్కేపల్లి వరకు రోడ్డు మార్గం ఉంది. అక్కడి నుంచి మూడు కిలో మీటర్ల మేర అటవీ ప్రాంతంలో ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ జలపాతానికి సరైన రోడ్డు సదుపాయం లేక పోవడంతో సందర్శకులు వెళ్లలేక ఆచరణకు నోచుకోవడం లేదు. అటవీ ప్రాంతంలో వర్షానికి బురద మయంగా మారడంతో వాహదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కౌటాల మండల సరిహద్దులో ప్రవహిస్తున్న ప్రాణహిత ఉధృ తి పెరుగుతోంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుమ్మిడిహెట్టి సరిహద్దలోని పుష్కరఘాట్ వరకు నీటి మట్టం చేరుకుంది. ప్రాణహిత నదిలో నాటు పడవల ద్వారా దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు.



## రైతులు ఆందోళన పడవద్దు

**నిర్మల్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుచేసే రైతులు ఎలాంటి ఆందోళన పడవద్దు అని జిల్లాలోని పరిశ్రమ నిర్మాణం చేపడతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు. శుక్రవారం మంత్రిని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమభీం రెడ్డి బృందం కలిసింది. సోన్ మండలం పాక్‌పట్ల సమీపంలో పరిశ్రమ నిర్మాణానికి భూసేకరణ కూడా జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## 'సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది'



**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)**

పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చింతల అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట పట్టణంలోని 14, తదితర వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పించిన ఘనత ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు దక్కుతుందన్నారు.

## నిరుద్యోగులకు జాబ్ మేళా

**ఆదిలాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగుల మేలు కోసమే జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. శుక్రవారం ఉట్నూరు పట్టణంలోని హెచ్‌కెజిఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఆమె పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుమారు 50కి పైగా కంపెనీలు ముందుకు వచ్చి ఉద్యోగాలు ఇచ్చాయన్నారు. యువత ఆత్మవిశ్వాసంతో ప్రయత్నించి ముందడుగు వేయాలన్నారు.

# మెగా జాబ్ మేళాను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







**జైనూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య,వైద్యం, వ్యవసాయం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జెసిఎన్ ఫంక్షన్ హాల్లో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కతో కలిసి జాబ్ మేలను ప్రారంభించి పలువురికి ఉద్యోగ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మల్లెపూల నరసయ్య, శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జాబ్ మేళాను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే డీఎస్సీ వేసి ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా అంబానీ, ఆధానీలకు దేశ ఆర్థిక వ్యవస్థను దోచిపెడుతుందని మండిపడ్డారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగ, ఉపాధి లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా అందరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వటం సాధ్యం కాదు కాబట్టి.. పదవ తరగతి,ఇంటర్మీడియట్ చదివిన యువకులు కూడా ఉద్యోగాలు పొంది అమ్మానాన్నలకు భారం కాకుండా.. బతకాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది..ఈ మేళాలో ఉద్యోగ అవకాశాలు పొంది స్వేచ్ఛగా మీ అమ్మానాన్నలతో సంతోషంగా ఉండాలని ఈరోజు 50 కంపెనీల్లో..వెయ్యి మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించబోతున్నామని,వారం రోజుల్లో అందరికీ నియామక పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు.ఎవరికైతే ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉందో వారందరికీ ఉద్యోగం కల్పించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేష్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు మునిగల నర్సింగ్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,మైనార్టీ సెల్ బోత్ నియోజకవర్గ అధ్యక్షుడు ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అశ్విన్ రెడ్డి,జైనూర్ మాజీ ఎంపీటీసీ అజ్జు లాల యూత్ కాంగ్రెస్ నార్నూర్ మండల వైస్ ప్రెసిడెంట్ షైక్ మహ్మద్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురీ శేఖర్, కరుణాకర్, లోకండె దేవ్ రావు, లోకేందర్,కాంగ్రెస్ నాయకులు శేష రావుగంగారాం, తిరుపతి,సేవాదల్ రాష్ట్ర నాయకుడు విలాస్, ఇందిరా ఫెల్లోషి సభ్యులు కనక ప్రతిభ,సింధు, పద్మ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎ4- మద్యం విక్రయ కేంద్రాల ఏర్పాటుకు

# గ్రామసభలో తీర్మానాలు

### ప్రత్యేక పరిశీలన అధికారి మెస్రం మనోహర్





**ఉట్నూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఉట్నూర్, లింగోజి తండా, లక్కారం, హర్కాపూర్ గ్రామాలలో ప్రభుత్వ ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో 2025 -26 సంవత్సరానికి గాను నూతన ప్రోహిబిషన్ ఎక్సైజ్ పాలసీ కాలంలో ప్రభుత్వము ఆధ్వర్యంలో ఎ4- మద్యం విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలలో పి.ఈ.ఎస్.ఎ. గ్రామ సభల నిర్వహించి తీర్మానాలు చేయడం జరిగిందని ప్రత్యేక పరిశీలన అధికారి మెస్రం మనోహర్ తెలిపారు. ఉట్నూర్ మం డలంలోని సంబంధిత గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా పరిశీలకులుగా ఎ.పి.ఓ. పి.వి.టి.జి. మెస్రం మనోహర్, ఎ.టి.డి.ఓ. క్రాంతి వ్యవహరించారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 9 ఏజెన్సీ గ్రామాలు, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 5 గ్రామాలను కలుపుకొని 14 గ్రామపంచాయతీలలో ఈ నెల 25, 26 తేదీలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ శాఖ ఉట్నూర్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రూప్ సింగ్, ఎస్.ఐ. కృష్ణ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముందస్తు చర్యలు చేపట్టాలి

**ఆసిఫాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, మిషన్ భగరీథ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకంఉండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు, మురుగు కాలువ శుభ్రత, రహదారులపై మురికి నీరు నిలువల తొలగింపు, దోమల వృద్ధిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. తెగిన రహదారులు, కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని చెప్పారు. రాబోయే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, పంచాయతీ అదికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతలమానేపల్లి మండలంలో రహదారులు తెగిపోగా రూ.20 లక్షల వ్యయంతో సత్వరమే మరమ్మతులు చేపడుతున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో పారిశు?ధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, మిషన్ భగీరథ ఈఈ సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఆడిషనల్

# పీఆర్వోగా సంపత్ కుమార్

**ఉట్నూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
ఐటీడీఏ ఇంచార్జ్ అడిషనల్ పీఆర్వోగా సంపత్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా ఐటీడీఏ అడిషనల్ పీఆర్వో పోస్టు ఖాళీగా ఉండడంతో ఆసిఫాబాద్ జిల్లా డీపీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నా సంపత్ కుమార్ కు ఐటీడీఏ అడిషనల్ పీఆర్వో ఇంచార్జీ బాధ్యతలు ఇవ్వడంతో ఆయన ఐటీడీఏ లోని అడిషనల్ పీఆర్వో ఆఫీసులో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలసి బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ అడిషనల్ పీఆర్వో సంపత్ కుమార్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.



# ఎరువుల దుకాణాలు తనిఖీ

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు శుక్రవారం హాజీపూర్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు, యూరియా అమ్మే డీలర్ దుకాణాలను తనిఖీ చేశారు. గోదాములలో యూరియా బస్తాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్, ఈపాస్ మెషీన్ లో అమ్మకాల వివరాలు పరిశీలించారు. రైతు ఆదార్ కార్డుతో ఈపాస్ మెషీన్ లో నమోదు చేసి, యూరియానీ విక్రయించాలని, పంట విస్తీర్ణం ప్రకారం మాత్రమే యూరియా రైతులకి ఇవ్వాలనీ, యూరియా, డిఏపికి



బదులుగా తక్కువ ఖర్చులో ఉన్న ద్రవ యూరియా, ద్రవ డీ ఏ పీ ని రైతులు వాడే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ, తహసిల్దార్ శ్రీనివాస్ దేశ్ పాండే, ఎస్సై అమృత్ రాజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం

**మందమర్రి, జూలై 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అధికా రులను ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆషాడ మాసం బోనాల జాతర పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సహకరించడం పట్ల ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ ప్రాంగణంలో సిఐ కే శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆలయంలో అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# విద్యార్థులలో ఆంగ్ల భాష నైపుణ్యమును పెంపొందించండి







## ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త

**ఉట్నూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన బాలబాలికలులలో ఆంగ్లభాష నైపుణ్యాన్ని పెంపొందించుటకు ఆంగ్ల ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త అన్నారు స్థానిక పీఎంఆర్సి భవనంలో యంగ్ లీడర్స్ క్లబ్ ముగింపు శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రతి విద్యార్థిని ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడడం చదివే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు భాషా నైపుణ్యాన్ని వృద్ధి చేయాలన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధను ఉంచి ఆంగ్ల భాష పై తర్ఫీదులు ఇవ్వాలన్నారు కార్యక్రమంలో ఏసీఎంఓ జగన్, రోమీల డైరెక్టర్ భారత్ దేకో అంబాజీ డైరెక్టర్ భారత దేకో డాక్టర్లు వాలంటర్లు అదిలాబాద్ నిర్మల్ జిల్లాలో పనిచేసే ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నివారణ, బాధితుల పునరావాసం





**జైనూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**

ఈరోజు జైనూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మానవ అక్రమ రవాణా నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డిఏ కుమురం భీమ్ ఆసిఫాబాద్ మరియు ప్రజ్వలా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఎస్. చిత్తరంజన్ ఐపీఎస్, అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఆసిఫాబాద్ హాజరై ప్రసంగించారు. మానవ అక్రమ రవాణా మరియు మహిళలు, పిల్లలపై జరుగుతున్న దౌర్జన్యాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్ జైనూర్ ఎస్ఐ జి. రవికుమార్ సిర్పూర్ (యు) ఎస్ఐ డి. రామకృష్ణ లింగాపూర్ ఎస్ఐ చి. గంగన్న , ఇతర పోలీస్ సిబ్బంది, టీజీఎస్పీ సభ్యులు పాల్గొన్నారు. ప్రజ్వలా సంస్థ తరపున జాయింట్ డైరెక్టర్ శ్రీ అహ్మద్ అలీ మరియు ఇతర సభ్యులు హాజరయ్యారు. డీఆర్‌డిఏ ఆసిఫాబాద్ నుండి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ , జైనూర్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ), మండల అభివృద్ధి అధికారి (ఎంపీడిఓ) , ఇతర విభాగాల నుండి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జైనూర్ మండల పరిధిలోని పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల నుండి 500 మంది విద్యార్థులు, 1000 మంది స్థానిక మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా నివారణ, బాధితుల పునరావాసం, నేరాల నివారణపై వివిధ అంశాలపై ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రసంగించిన అధికారులు మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరంగా పేర్కొంటూ, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు దీనికి గురవుతున్నారని వివరించారు. సామాజికంగా అందరూ కలసి ముందుకు వచ్చి ఇలాంటి ఘటనలను నివారించాల్సిన అవసరం ఉందని, ఏవైనా అనుమానాస్పద చలనలు గమనించినపుడు పోలీసులను వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం స్థానిక ప్రజలలో చట్టాలపై, రక్షణ మార్గాలపై స్పష్టతను పెంపొందించిందని మరియు పోలీస్ శాఖ ప్రజలతో కలిసి మానవ అక్రమ రవాణాను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నదని తెలియజేశారు. పోలీసు శాఖ తరపున, మేము ప్రజలలో మానవ అక్రమ రవాణా పై అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాము. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖను సంప్రదించగలరని కోరడమైనది.



# చెరువును తలపిస్తున్న రేంజ్ ఆఫీస్

**బెజ్జూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ అధికారి కార్యాలయంకు వెళ్లాలంటే నీటిలో దిగాల్సిందే. మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రహదారికి ఇరువైపులా మురికి కాలువలు లేకపోవడం తో కార్యాలయం ప్రాంగణంలోకి వర్ష పు నీరు చేరి చెరువుల తలపిస్తుంది. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సిబ్బంది సైతం నీటిలో నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లలసిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. వర్షపు నీరు ఇలానే నిలిచి ఉన్నట్లయితే దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని చుట్టుపక్కలవారు బయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

## బెల్లంపల్లి రూరల్ సీఐ సిహెచ్ హనోక్

**బెల్లంపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)**



గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన ఎంతో కీలకమని బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ అన్నారు. శుక్రవారం సెయింట్ మేరీ హై స్కూల్ లో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణల పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ, దిశ నిర్దేశం చేశారు. గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు అందరికీ తెలిసి ఉండాలన్నారు. ఇంట్లో తల్లితండ్రులకు వాటి గురించి అవగాహన తప్పనిసరన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ ఏఎస్ఐఆర్ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు కొట్టుకుపోకుండా రక్షణ చర్యలు

**మందమర్రి, జూలై 25 (ప్రభాత సమాచారం)**



పట్టణంలోని రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు వర్షానికి రోడ్డు కుంగిపోకుండా రక్షణ చర్యలు చేపట్టారు. పట్టణంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన ఉన్న కాలువలు ఉప్పొంగి ప్రవహించి కాలువ నీరు రోడ్డుపైకి చేరడం నీటి ప్రవాహ వేగానికి రోడ్డు పక్కన మట్టి కొట్టుకు కొట్టుకుపోయి రోడ్డు కుంగిపోవడాన్ని గమనించిన స్థానికులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిషనర్ తుంగపిండి రాజాలింగు శుక్రవారం రైల్వే స్టేషన్ రోడ్డును పరిశీలించి రోడ్డు కింద మట్టి కొట్టుకు పోకుండా ఇసుకను సంచులలో నింపి రక్షణ చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా సమస్య తీవ్రతను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టిన కమిషనర్ తుంగపిండి రాజాలింగుకు స్థానికులు, పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**జన్నారం, జూలై 25 (ప్రభాత సమాచారం)**



జన్నారం మండలంలోని రామాలయం నుండి అంబేద్కర్ భవనం మీదుగా ఎంపిడివో కార్యాలయం వరకు భూములు కబ్జా అయ్యాయని వాటిని స్వా దీనం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. జన్నారం రేషన్ కార్డుల పంపిణికి వచ్చిన జిల్లా కలెక్టర్ కబ్జా అయిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం రెవెన్యూ అధి కారులతో హద్దులను గుర్తించి ఇస్తాం అని మీరు రోడ్డు వేసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. కబ్జాకు గురైన భూములను స్వాదీనం చేసుకుంటామని అన్నారు.



# 'విశ్వంభర' సెట్స్ నుంచి సాంగ్ లీక్..

మెగా కంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'విశ్వంభర' అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. షూటింగ్ చివరి షెడ్యూల్ ప్రారంభమైనట్లు తెలిపారు. అంతేకాదు ఈ షెడ్యూల్ లో బాస్ ఫ్యాన్స్ కి కిక్కెకించే ఒక స్పెషల్ సాంగ్ షూట్ చేస్తున్నట్లు తెలియజేస్తూ ఫొటోను షేర్ చేశారు. ఈ ఫొటోలో లేడీ డాన్సర్స్ అంతా కలర్ ఫుల్ కాస్ట్యూమ్స్ లో కనిపిస్తుండగా.. కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్, డైరెక్టర్ వశిష్ఠ మానిటర్ లో చూస్తూ ఉన్నారు. మెగాస్టార్ బ్యాక్ సైడ్ లుక్ లో స్టైలిష్ గా కనిపించారు. ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అయితే 'విశ్వంభర' లో ఒక స్పెషల్ నెంబర్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వినిపించారు. ఇప్పుడు ఈ ఫొటోలతో అది నిజమేనని అర్థమవుతోంది. ఈ సాంగ్ లో బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ మెగాస్టార్ జోడీగా స్టెప్పులేయనున్నట్లు తెలుస్తోంది. మౌని రాయ్ స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్, ఆమెకున్న క్రేజ్ సినిమాకు ప్లస్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇందులో వీఎఫెక్స్ ప్రధాన ఆకర్షణగా నిల్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే విడుదలైన టీజర్ లో గ్రాఫిక్స్ నాసిరకంగా ఉన్నాయని విమర్శలు రావడంతో.. నిర్మాతలు వీఎఫెక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహిస్తున్నారు. ప్రేక్షకులకు మంచి అనుభవాన్ని అందించాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో కలిసి పని చేస్తున్నారు. దీని కారణంగానే విడుదల కూడా ఆలస్యమవుతూ వస్తుందని టాక్. ఈ సినిమాలో మెగాస్టార్ సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తోంది. దాదాపు 18 ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్ళీ చిరంజీవి, త్రిష కలిసి స్క్రీన్ పై కనిపించబోతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి 'విశ్వంభర' ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



## చీరలో బుట్టబొమ్మ వయ్యారాలు

బుట్ట బొమ్మ పూజా హెగ్డే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా శారీలో ఉండే ఫొటోలను నెట్టింట షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. ఈ శారీలో పూజా సూపర్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న పూజా హెగ్డే. నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలు. శారీ లుక్‌లో అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు.



## బ్లాక్ అండ్ వైట్‌లో మెరిసిపోతున్న డీఎన్ఏ ముద్దుగుమ్మ..

నిమిషా సజయన్ ఇటీవల డీఎన్ఏ మూవీతో ప్రేక్షకులను అలరించింది. ఈమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన ఫొటోలను షేర్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్‌లో ఉండే ఫొటోలను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతున్నాయి.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్న నిమిషా సజయన్. ఇటీవల బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోలు షేర్. ఒక్క స్మైల్‌తోనే కుర్రాళ్లు ఫ్లాట్.



## కృతికి నో టెన్షన్..?

ఉప్పెనతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి అంతకుముందు మోడలింగ్ లో మెప్పించింది. ఐతే ఒక సినిమా చేసే దాకా ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఐతే ఎప్పుడైతే ఉప్పెన బ్లాక్ బస్టర్ అయ్యిందో అమ్మడు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫ్లోలో వరుస క్రేజీ ఛాన్స్‌లు అందుకుంది. తొలి సినిమా హిట్టు పడితే ఆ పాజిటివిటీ వేరేలా ఉంటుంది. ఐతే అదొక్కటే ఉంటే సరిపోదు తర్వాత సినిమాలు ఆడియన్స్ ని ఎంగేజ్ చేయాలి. ఒకటి కాకపోతే మరొకటైనా అదే రేంజ్ సక్సెస్ సాధించాలి. కానీ బ్యాడ్ లక్ ఏమో కానీ ఉప్పెన హిట్ తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలతో పర్వాలేదు అనిపించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ కూడా నిరాశ పరిచాయి. కృతి శెట్టి చేస్తున్న సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో ఆమె గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. లాస్ట్ ఇయర్ శర్వానంద్ తో మనమే సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమా తో కూడా అమ్మడు పెద్దగా మెప్పించలేదు. సినిమా ఫలితాలు ఎలా ఉన్నా నటిగా కృతి శెట్టి కూడా అంత గొప్ప పర్ఫార్మెన్స్ లు ఇచ్చింది లేదు. అందుకే మిగతా హీరోయిన్స్ లానే ఆమెను కూడా లైట్ తీసుకున్నారు ఆడియన్స్. ప్రేక్షకులు ఆసక్తి చూపట్లేదు కాబట్టే దర్శక నిర్మాతలు కూడా ఆమెను తీసుకోవట్లేదు. ఐతే తెలుగులో వర్క్ అవుట్ కావట్లేదని తమిళ్ కి షిఫ్ట్ అయ్యింది కృతి శెట్టి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది కృతి. ఐతే సినిమాల ఛాన్స్ లు ఎలా ఉన్నా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ విషయంలో వెనక్కి తగ్గట్లేదు కృతి శెట్టి. మొదట్లో గ్లామర్ షో విషయంలో డౌట్ పడ్డ కృతి శెట్టి ఈమధ్య రెచ్చిపోయి మరీ గ్లామర్ షో చేస్తుంది. ఐతే ఈ షోల వల్ల ఏమైనా అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ఐతే అవకాశాలు రావట్లేదు అనే బెంగ ఏమాత్రం తనలో కనిపించకుండా ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది కృతి శెట్టి. మరి అమ్మడు తిరిగి టాలీవుడ్ లో ఎప్పుడు కంబ్యాక్ ఇస్తుందో చూడాలి. కోలీవుడ్ లో మాత్రం చేస్తున్న రెండు సినిమాల మీద కృతి శెట్టి చాలా హోప్స్ పెట్టుకుంది. మరి ఈ సినిమాలతో అమ్మడి ఫేట్ మారుతుందేమో చూడాలి.




## అంటువ్యాధులు, విషజ్వరాల వ్యాప్తి పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**మంచిర్యాల, జూలై 25 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పంచాయతీ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పరిషత్ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం అయినందున భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంటు వ్యాధులు, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, గ్రామపంచాయతీలలో బైలార్వల్ స్ప్రే, బయోటెక్స్ స్ప్రే చేయడంతో పాటు వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని తెలిపారు.

వైరల్ జ్వరాలు అధికంగా ఉండే మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు రాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైపైన్ల లీకేజీలను తక్షణమే పరిష్కరించి నీరు కలుషితంగా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులను నెలలో 3 సార్లు ఖచ్చితంగా శుభ్రపరచాలని తెలిపారు. వన మహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులతో వార్డుల వారిగా బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. 2 నెలలు జిల్లా యంత్రాంగం చాలా అప్రమత్తంగా ఉండాలని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాలలో అన్ని అందుబాటులో ఉండాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజల కు అందుబాటులో ఉంటూ సంప్రదించాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలను అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించార. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

**పీఏసీఎస్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా**

**ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం..**

**ఆదిలాబాద్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
యూరియా నిల్వలు కనీసం నాలుగు రోజులకు సరిపడే విధంగా ఉంచాలని, అదేవిధం గా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఇచ్చోడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న యూరియా నిల్వలను, పాస్ యంత్రాన్ని, సంఘానికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇచ్చోడ మండలం ముక్ర (బి), నవేగామ్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పేద ప్రజల స్వంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం క్రింద జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి గృహ నిర్మాణం లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సలోని, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ అధికారులు, తదితరులు ఉన్నారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి







### మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలి

**ఉట్నూర్, జూలై 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని లక్కారం నుంచి చింతగూడ వరకు నాణ్యతతో కూడినరోడ్డు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చింత గూడా చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన చెరువు కట్ట కోత గురైంది. స్థానిక కల్లూరుగూడ చింతగూడవాసులు రోడ్డు కోతకు గురైన విషయాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే ఆయన కోతకు గురైన రోడ్డును పరిశీలించారు సంబంధిత అధికారులు గుత్తేదారులతో మాట్లాడారు. వెంటనే కోతకు గురైన రోడ్డు కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**బెల్లంపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలో తప్పిపోయిన ఓ బాలుడిని బ్లూ కోర్టు కానిస్టేబుళ్ళు తల్లిదండ్రులకి అప్పగించిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలు ఇలాఉన్నాయి. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియాని వాసి రాజస్థాన్ కు చెందిన బాలుడు బజార్ కి వెళ్తున్న తల్లిదండ్రుల వెంట వారికి తెలియకుండానే బజారుకు వెళ్లి తప్పిపోయాడు. పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో ఏడుస్తూ కనిపించిన బాలుడిని పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. బాలుడు తప్పిపోయిన సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేసేందుకు పోలీసులు వాట్సప్ గ్రూపుల్లో ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఇదే క్రమంలో బజారుకు నుంచి ఇంటికి వెళ్లిన తల్లిదండ్రులకు తమ కుమారుడు తప్పిపోయిన విషయం తెలుసుకొని బాలుడి కోసం మళ్లీ బజారుకు వెళ్లారు. బాలుడినీ తల్లిదండ్రులకు అప్పగించేందుకు బ్లూ కోర్టు కానిస్టేబుళ్ల రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్ బస్తీల్లో వాకప్ చేస్తున్నారు. ఇదే



క్రమంలో తల్లిదండ్రులు ఏఎంసీ ప్రాంతంలో పోలీసులకు తారాసపోడడంతో బాలుడిని వారికి అప్పగించారు. దీంతో బాలుడి అదృశ్యం సుఖాంతమైంది. మిస్సయిన బాలుడి నీ తల్లిదండ్రులకి అప్పగించడంలో ఎంతో చాకచక్యతను చూపించిన బ్లూ కోర్టు సిబ్బంది రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్ లను పలువురు అభినందించారు. ముఖ్యంగా బాలుడి తల్లిదండ్రులు మాత్రం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నక్కలపల్లి రోడ్డుకు మరమ్మతులు

**కోటపల్లి, జూలై 25 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి వెళ్లే రహదారి వర్షాల వల్ల చెడిపోవడంతో పోలీసులు, గ్రామస్తుల సహకారంతో శుక్రవారం మరమ్మతులు చేయించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మార్గమధ్యలో కల్వర్టు దెబ్బతింది. దీంతో రాకపోకలకు ఇబ్బందు లు ఏర్పడ్డాయి. దెబ్బతిన్న కల్వర్టుకు చెన్నూర్ రూరల్ సిఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. దీంతో రాకపోకలకు మొదలయ్యాయి.

